## జిల్లా వార్తలు

# రాజా వారి పితూరీలు

అసెంబ్లీ ఎన్నికల్లో వెంకటగిరి నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీకి పని చేయని నాయకులపై రాజాలు ఫిర్యాదు చేశారు. వెంకటగిరి వచ్చిన మాజీ ఆర్టీసి రీజనల్ ఛైర్మన్ ఆరేటి కోటయ్యకు తమ ఫిర్యాదుల చిట్టా

### ఓటమి బాధతో ఆక్రోశం

అందించారు. గతంలో నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్‌గా వున్న సినీనటి శారద, సాయికృష్ణ యాచేంద్రను ఓడించమని పలువురు నాయకులకు ఫోన్ ద్వారా చెప్పిందని ఆమెపై ఫిర్యాదు చేశారు. అట్లాగే మాజీ మంత్రి సోమిరెడ్డి అనుచరుడైన డక్కిలి మండలం నాయకుడు దందవోలు రమణారెడ్డి తమ గెలుపుకు దోహద పడలేదని, బాలాయపల్లి మండలంకు చెందిన రాయి వెంకటయ్య చౌదరి, రాయి దేవికా చౌదరి, ఓజిలి మండలంలో సోమిరెడ్డి వర్గం కొందరు తమ గెలుపుకు పని చేయలేదని ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులను అధిష్టానం దృష్టికి తీసుక వెళ్తామని ఆరేటి కోటయ్య చెప్పారు.

### మహిళలను దగా చేస్తున్న స్వచ్ఛంద సంస్థ

పేద, మధ్య తరగతి మహిళల ఆర్థిక పరిస్థితులను ఆసరాగా చేసుకొని ఆర్థికంగా చేయూతనిస్తూ వడ్డీల రూపంలో దగా చేస్తున్న స్వచ్ఛంద సంస్థ వైనమిది. జిల్లాలోని గూడూరు, నెల్లూరు, కావలి పట్టణాలలో బ్రాంచీలను ఏర్పాటు చేసి చుట్టు ప్రక్కల గ్రామాలలోని మహిళలను పొదుపు గ్రూపులుగా ఏర్పాటు చేసి, ఈ సంస్థ ఐదువేల నుంచి పదివేల వరకు ఆర్థిక సహాయం అందజేస్తుంది. మహిళలు బ్యాంకుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగినా రుణం మంజూరు చేయక పోవడం, ఈ సంస్థ కొద్ది రోజులలోనే రుణం మంజూరు చేస్తుండడంతో ఆసక్తి కనపరుస్తున్నారు. తక్కువ వడ్డీకి రుణాలు ఇస్తారని ఆశ పడిన మహిళలకు అప్పు మొత్తం తీరే లోపల నూటికి కనీసం మూడు నుంచి ఐదు రూపాయల వడ్డీ చెల్లించాల్సి వస్తుందని వాపోతున్నారు. విదేశీ సంస్థల ఆర్థిక సహాయంతో నడిచే ఈ సంస్థకు రిజర్వు బ్యాంకు అనుమతి వుందో లేదో తెలియదు కాని

తరువాయి 8వపేజీలో

# నిమ్మరైతు కంట చెమ్మ

మెట్ట ప్రాంత రైతుల ప్రధాన జీవనాధారమైన వాణిజ్య పంట నిమ్మ. గూడూరు డివిజన్‌లో రైతులు నిమ్మ తోటలపై ఆధారపడి జీవిస్తుంటారు. కానీ ప్రస్తుత కాలమాన పరిస్థితుల వల్ల నిమ్మ రైతులకు గిట్టుబాటు ధరలేక నష్టాల బాటలో నడుస్తున్నారు. గత ఆరేడు సంవత్సరాలుగా నిమ్మ రైతులకు గిట్టుబాటు ధరలేదు. పైగా రేటు లేక కోత కూలీలకు కూడా గిట్టవని చెట్లపైనే నిమ్మకాయలు వదిలి వేసిన రోజులు కూడా ఉన్నాయి. వేసవి కాలంలో నిమ్మకాయలకు మంచి డిమాండ్. కానీ ప్రస్తుతం లూజు బస్తా ధర ఏడు వందల రూపాయల కంటే మించి అమ్మటం లేదని రైతులు చెబుతున్నారు. అన్‌సీజన్‌లో దాదాపు రెండు వందలకు కూడా మించి అమ్మవని రైతులు వాపో

### బ్రతికే దారేది?

తున్నారు. సంవత్సరం మొత్తానికి నిమ్మ తోట సాగు పెట్టిన పెట్టుబడి కూడా గిట్టుబాటు కావడం లేదని రైతులు వాపోతున్నారు. వెంకటగిరి, గూడూరు నిమ్మ మార్కెట్ నుంచి ఉత్తర భారత దేశానికి నిమ్మకాయలు రవాణా చేస్తారు. ఈ మధ్య ఈ రవాణా తగ్గిపోయింది. రాజస్తాన్, ఒరిస్సా, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో కూడా నిమ్మ సాగు జరుగుతుండటం వల్ల ఆశించినంతగా ఎగుమతి లేదు. కలకత్తా లాంటి పెద్ద పట్టణాలకు మంచి ప్యాకేజీతో నాణ్యతగా, అతి తక్కువ సమయంలో ఉత్తర భారతదేశంలోని రాష్ట్రాల నుంచి ఎగుమతి చేస్తున్నారు. అందువల్ల మన ప్రాంత నిమ్మకాయలు పెద్దగా ఎగుమతి కావటం లేదని ధరలు రావటం లేదని ఎగుమతిదారులంటున్నారు. గతంలో బస్తా మూడువేల రూపాయల వరకు అమ్మే

తరువాయి 8వపేజీలో

# ఉద్యోగాలు బెత్తెడు - నిరుద్యోగులు మూరెడు

రాష్ట్రంలో ఖాళీగా వున్న 2.50 లక్షల ప్రభుత్వ వుద్యోగాలను భర్తీ చేస్తామని ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి ప్రకటించడంతో నిరుద్యోగుల్లో కొత్త ఆశలు చిగురించాయి. జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో అనధికారిక లెక్కల ప్రకారం ఐదువేల వుద్యోగాలు ఖాళీగా వున్నాయి. ఇప్పటికే జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయంలో తమ పేర్లు నమోదు చేసుకొన్న నిరుద్యోగులు 79,736 మంది వున్నారు. వీరిలో పురుషులు 57,475 మంది వుండగా, స్త్రీలు 22,263 మంది వున్నారు. పోస్టు గ్రాడ్యుయేషన్ వరకు చదివిన నిరుద్యోగులు 18 మంది, గ్రాడ్యుయేషన్ వరకు చదివిన వారు 14,472 మంది, ఇంటర్ వరకు చదివిన వారు 16,973 మంది, టెన్త్ వరకు చదివిన వారు 40,951 మంది తమ పేర్లు నమోదు చేసుకొని వున్నారు. తొమ్మిదవ తరగతి వరకు చదువుకొన్న వారు 7,323మంది తమ పేర్లు నమోదు చేసుకొని వుండగా విద్యార్హత లేవీ లేని ఒక వ్యక్తి కూడా ఏదో ఒక వుద్యోగం ఇవ్వండని తన పేరు నమోదు చేసుకొని వున్నాడు. మతాల ప్రాతిపదికనైతే 72,287 హిందువులు, 6,389 ముస్లింలు, 1,060 క్రైస్తవులు, పారసీలు ఇద్దరు నిరుద్యోగులుగా నమోదయ్యారు. శారీరక వికలాంగుల జాబితాలో 340మంది కంటిచూపు లేని వాళ్లు, 286మంది వినికిడి శక్తి లేక బాధ పడేవారు, వివిధ అవయవ లోపాలున్న వారు మరో 2,865 మంది వున్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామన్న ముఖ్య మంత్రి ప్రకటనకు నిరుద్యోగులు బాగా స్పందించి, తమ విద్యార్హతలతో జిల్లా ఉపాధి కార్యాలయం చేరుతుండడం ఈ మధ్య ఎక్కువైంది. ఇది అనువైన సమయం కాబట్టి జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా వున్న పోస్టుల వివరాలన్నీ కలెక్టర్ వెల్లడిస్తే బాగుంటుంది.

# ఉత్తరక్రియలు



జననం 11-12-1939 | మరణం 16-05-2004

శ్రీ కరవళ్ళ వెంకట క్రిష్ణారెడ్డి గారు

మమతాను రాగాలకు మారుపేరుగా అందరి అభిమానం చూరగొన్న

## శ్రీ కరవళ్ళ వెంకట క్రిష్ణారెడ్డి గారు

(మంజు హోటల్ క్రిష్ణారెడ్డి)

16.05.2004 తేదిన స్వర్గస్తులైనారు.

వారి పవిత్ర ఆత్మకు చిరశాంతిని కలుగజేయమని భగవంతుని ప్రార్థిస్తున్నాము.

## పెద్దకర్మ

తే 26.05.2004 ది బుధవారం

కొడవలూరు మండలం పద్మనాభుని సత్రం గ్రామంలోని మా స్వగృహము నందు జరుగును.

తల్లి : కరవళ్ళ వెంకట సుబ్బమ్మ    భార్య : కరవళ్ళ సుగుణమ్మ

అన్న : కరవళ్ళ వెంకట రమణారెడ్డి

(R.R.Group of Hotels Bangalore)

కుమారులు - కోడళ్లు

కరవళ్ళ శ్రీధరరెడ్డి - వాణి

కరవళ్ళ గిరిధరరెడ్డి - పద్మ

కరవళ్ళ శశిధరరెడ్డి - విజయలక్ష్మి

మరియు మనుమలు... మనుమరాండ్రు

## మనోమోహనం

మొదటి పేజీ తరువాయి

ఒక వర్గం, అనుచర బలం పెంచుకోవాలని చూడక పోవడం ఆయన తత్వం. ఎక్కడికి వచ్చినా ఒక్కడే వస్తాడు; ఒక్కడే వెళతాడు; రోడ్లో వెళ్లేవారు ఆయన్ను చూస్తే ఒకప్పటి ఆర్థిక మంత్రి అనుకోరు.

ఈనాడు మన్‌మోహన్‌సింగ్ ప్రధాన మంత్రి అనగానే - దేశం మొత్తంలో ఇంత ఆశ్చర్యానందాలు పెల్లుబుకడానికి కారణం - ఆ ఘనతర చరిత్రే. ఆయన వంటి వ్యక్తిని ప్రధానమంత్రిగా పొందగలగడం భారతీయులు చేసుకున్న అదృష్టం అనడం స్వప్నం కాని వాస్తవం. యావత్ జాతికి కూడా ఆయన పేరు వినగానే మనో మోహనం తటస్థించింది. అయితే మన్‌మోహన్‌సింగ్ రాజకీయవాది కాదు; రాజకీయ టక్కు టమార విద్యలు తెలియవు. సంకీర్ణ ప్రభుత్వ నిర్వహణలో ఈ అమాయకత్వం ఎటువంటి పరిణామాలకు దారి తీస్తుంది అన్నదే ఆలోచించవల్సిన విషయం. లల్లూప్రసాద్ యాదవ్ వంటి రాజకీయ ఆషాఢ భూతులతో ఏగడం చిన్న పని కాదు. అయితే ఆయన పట్ల వ్యక్తమౌతున్న ప్రజామోద బలం ఇటువంటి చికాకులను సులభంగా తప్పించగలదన్నది ఒక ఆశ.

వచ్చిన మంత్రులపై... చేతం మొదలు పెడితే మంత్రులపై తనకు అదుపు తప్పి పోతుందని వైఎస్ భయం. అయితే సీనియర్లతో పేచీ పెట్టుకుంటే ఆదిలోనే హంసపాదు పడుతుందన్న శంక వుండనే వుంది. అంత సాహసం చేస్తాడా అన్నది ప్రశ్న. ఆ మాత్రం గట్టిగా నిలబడి, తన అస్తిత్వాన్ని నిరూపించుకోకుంటే అసమ్మతి వాదులు పెట్రేగి పోతారన్నది ఆయన అంతరంగికుల సలహా అట. ఇందులో దేన్ని ఎంచుకుంటాడో వేచి చూడ వల్సిందే. ఏది ఏమైనా 22తేది లేకుంటే 25తేది కొత్త మంత్రివర్గ నిర్మాణం ఖాయం. ఇది తొలి విడత మాత్రమే. 20 నుంచి 22 మంది లోపల మాత్రమే ఈ జాబితాలో మంత్రులు వుంటారు. దీనిపై వచ్చే పరిణామాలు నిశితంగా గమనించి, లాభ నష్టాలు బేరీజు వేసి రెండవ జాబి తాలో తప్పులు సవరించుకోవాలన్నది వైఎస్ ఆలోచన. సీనియర్ల అలుక వల్ల ప్రమాదం అన్పిస్తే రెండవ జాబితాలో వారి కోరికలు తీర్చడం; వారి ప్రభావం వల్ల ఢిల్లీ వత్తిడి ఏదీ లేదని తేలితే రెండవ జాబితాలోనూ తన అనుచరులను నింపడం ముఖ్యమంత్రి ప్రతిపాదన. అధికారుల విషయంలోనూ వైఎస్‌పై విపరీతమైన వత్తిడి వస్తున్నది. ఇంతకాలం చంద్రబాబు చేత నిరాదరణకు గురైన వారందరూ తమకు ఇప్పుడైనా అవకాశం కల్పించాలని బలవంత పెడుతున్నారు. మరోక ప్రక్క చంద్రబాబుకు సన్నిహితంగా పని చేసిన వారిలో భయం మొదలై పోయింది. తమనెక్కడ కక్ష సాధింపుకు గురి చేస్తారోనన్న ఆందోళనతో సతమతమై పోతున్నారు వారు. డిజిపి స్థాయి నుంచి ఈ ఆందోళన కన్పిస్తున్నది. కాంగ్రెస్‌లోని ఇతర వర్గాల వారిని మంచి చేసుకుని ఏదో ఒక రూపంలో వైఎస్‌కు దగ్గర కావడానికి తాపత్రయ పడుతున్నారు వారు. కొందరు ఢిల్లీ సర్వీసుకు వెళ్లి పోవడానికి సిద్ధపడు తున్నారు.

## త్యాగశీలత

12వ పేజీ తరువాయి

తమైనదనే కదా అర్థం? "రాజకీయాలు అధికారం కోసమేనన్న రోజుల్లో మనం చూశాం; కాంగ్రెస్ పార్టీ దృష్టిలో రాజకీయాలంటే విలువలు, దేశ సమగ్రత అన్న విషయాన్ని ప్రపంచానికి చాటడం కోసమే నేనీ నిర్ణయం తీసుకున్నాను" అని ప్రకటించ కు సోనియాగాంధీ. ఈ ఒక్క వాక్యం చాలు - నూరు కోట్ల ప్రజల గుండెలలో ఆమె ఔన్నత్యం గూడుకట్టుకుని నిల్చి పోవడానికి.

## షేర్ మార్కెట్

2వ పేజీ తరువాయి

లించుకోవాలని చూస్తాడు. అది వ్యాపార నీతి. ప్రభుత్వం అయినా అంతే. లాభాలు ఆర్జించే సంస్థలను అమ్మక పోవడం వల్ల ఆర్థిక సంస్కరణలు ఎందుకు దెబ్బ తింటాయి?

ఈ కోణం నుంచి చూసినా మన దేశంలో షేర్ మార్కెట్‌ను సాధారణ ప్రజలు కాని, ప్రభుత్వాలు కాని పట్టించుకోవల్సిన అవసరం ఎంత మాత్రం కన్పించడం లేదు. షేర్ మార్కెట్ అనేది ఒకటి వుంది అనే సంగతి మర్చిపోయి, ఆర్థిక వ్యవస్థ మొత్తంలో అభివృద్ధి అనే దృష్టిలో ఆర్థిక విధానాలు రూపకల్పన చేయడం ఆర్థిక మంత్రుల కర్తవ్యం. వ్యవస్థ బాగు పడితే షేర్ మార్కెట్ కూడా బాగు పడుతుంది. షేర్ మార్కెట్ ఒకటి మాత్రమే బాగా వుండాలని చూస్తే మాత్రం వ్యవస్థ దెబ్బ తిని పోతుంది.




అన్ని స్కూళ్ళ యూనిఫాంలకు

విమల్ జంక్షన్

కాపువీధి, నెల్లూరు.

S.KUMAR JCT BSL


## గిల్లికజ్జాలు

మొదటి పేజీ తరువాయి

పూర్తి చేయాలన్నది ఆయన తాపత్రయం. కాని వీలు కావడం లేదు. మంత్రివర్గ నిర్ణయం కూడా రోజు రోజుకూ సంక్లిష్టంగా మారుతున్నది. గెల్చిన ఎమ్మెల్యేలలో సగం మంది సీనియర్లు, మంత్రిత్వపు అన్ని అర్హతలు కల్గిన వారు కావడమే అందుకు కారణం. ఒక్కొక్క జిల్లా నుంచి మూడు నుంచి ఆరుగురి వరకు పోటీ పడుతున్నారు. నెల్లూరు, కర్నూలు, చిత్తూరు, గుంటూరు, కృష్ణ వంటి జిల్లాలలో పరిస్థితి మరీ తీవ్రంగా వుంది. ఎవరికి ఇచ్చి ఎవరికి ఇవ్వక పోయినా పార్టీలో అంతర్గతంగా తీవ్ర అలజడి రేగడం ఖాయం. పార్టీలోని సీనియర్లు ఈ పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నారు. రాజశేఖరరెడ్డి వ్యవహార శైలిపై అప్పుడే వారిలో అసంతృప్తి తలెత్తుతున్నది. తమతో మాట్లాడకుండా, తమను సంప్రదించకుండా, తమను పట్టించుకోకుండా ఆయన తనంతట తాను ... పోతున్నాడన్నది వారి ఆక్రోశం. అందువల్ల వారు ఢిల్లీ వర్గాలపై వాలి పోయి వున్నారు. గులాంనబీ ఆజాద్, అంబికాసోని వంటి వారి ద్వారా వైఎస్‌పై ఒత్తిడి తేవాలన్నది ప్రయత్నం. అయితే సోనియా గాంధీ ఈ విషయంలో ఎంత వరకు జోక్యం చేసుకుంటుదన్న దానిపై పరిస్థితులు ఆధారపడి వుంటాయి. ఏ రకంగానైనా పెద్దలను ఒప్పించి మంత్రి వర్గం మొత్తం తన ఇష్టాఇష్టాలపై ఏర్పడేటట్లు చూసుకోవాలన్నది వైఎస్ తాపత్రయం. సీనియర్ల కోరికలు మన్నిం


**లైబ్రేరియన్ కావలెను**

నెల్లూరు వర్ధమాన సమాజం గ్రంథాలయమునకు లైబ్రేరియన్ కావలెను. తగిన అర్హత, అనుభవం గలవారు వెంటనే సంప్రదించండి.

కార్యదర్శి

నెల్లూరు వర్ధమాన సమాజం

టౌన్‌హాలు, నెల్లూరు-1.



National NIPPO

BATTERIES TORCHES

Get more out of Life




TÜV CERT EN ISO 9001

Technology from National Panasonic Japan.

Registered : RN 1156/57



# ఇంత త్యాగశీలత ఎక్కడ దాగి వుండిందో?

**సోనియా స్థాయి, ఖ్యాతి మాత్రమే కాదు ఆమె పట్ల జనంలో ప్రేమాభిమానాలు సైతం ఆకాశమంత ఎత్తుకు పెల్లుబుకుతున్నాయి.**

నిన్నటి వరకు ఆమె రాజీవ్‌గాంధీ సతీమణి; ఇందిరమ్మ కోడలు; ప్రియాంక తల్లి; ఇటలీ నుంచి వచ్చిన విదేశీయురాలు; ఆమెకొక స్వంత గుర్తింపు లేదు; వ్యక్తిత్వం లేదు; ఆమె ప్రధానమంత్రి అవుతున్నారంటే సాధారణ జనం కూడా పెదవి విరిచారు; ఆమెకు ఆ హక్కు ఎక్కడుందని ప్రశ్నించారు; ప్రత్యర్థి పార్టీలు విరుచుక పడ్డాయి; లేనిపోని నిందలు వేశాయి; వ్యక్తిగత విమర్శలతో అవమానించాయి. కాని ఒక్క రోజులో పరిస్థితి మారిపోయింది. ఈనాడామె భారతీయుల అభిమాన పాత్రురాలు; పదవులను తృణప్రాయంగా ఎంచే త్యాగమయి; దేశం కోసం పరితపించే ఉదాత్తురాలు; కాంగ్రెస్ పార్టీ ఔన్నత్యం తప్ప మరొక ఆశ, ఆలోచన లేని సాధ్వీమణి; యావత్ ప్రపంచం ఆమెను వేనోళ్ల పొగడుతున్నది; ప్రతిపక్షాల వారు కూడా ఇంత విశాల హృదయమా అని ఆశ్చర్య పోతున్నారు; సాధారణ జనం ఆమె కోసం ప్రాణ త్యాగాలకు సిద్ధపడుతున్నారు; వీధుల్లో చేరి ఆర్తనాదాలు చేస్తున్నారు; ఇప్పుడామెకు స్వంత గుర్తింపు వుంది; స్వంత వ్యక్తిత్వం వుంది; రాజీవ్ భార్యగానో, ఇందిరమ్మ కోడలుగానో ఆమె జనం ముందుకు వెళ్లాల్సిన పనిలేదు; నా పేరు సోనియా గాంధీ, నాకోసం మీరు ఓటు వేయండి; నేను మీ క్షేమం కాపాడుతాను అని ధీమాగా అడగగలిగే అర్హత లభించింది ఆమెకు. ఒకే ఒక్క నిర్ణయంతో నూరు కోట్ల మంది ప్రజల సానుభూతిని, అభిమానాన్ని, ఆదరణను పొందగలిగారు - సోనియాగాంధీ. ఆమె పట్ల రాజకీయ వాదులలో, సాధారణ జనంలో వుండిన అసంతృప్తులు, శంకలు, మలకన భావనలు ఆ ఒక్క నిర్ణయంతో పటా పంచలై పోయాయి. వాటి స్థానంలో అభిమానం పొంగి పొర్లుతున్నది. ప్రధానమంత్రి పదవి అంటే మాటలు కాదు; ప్రపంచంలోని అతి పెద్ద ప్రజాస్వామ్య దేశానికి అధినేతృత్వం వహించే అదృష్టం ఎన్నో జన్మల పుణ్యఫలంగా తప్ప లభించదు. అటువంటి పదవీ భాగ్యాన్ని గడ్డి పరక క్రింద తీసి పారేశారామె. ఎవరూ వూహించని పరిణామం ఇది. సోనియాగాంధీ అంత హృదయ వైశాల్యంతో, త్యాగ నిరతితో ప్రవర్తించగలగడాన్ని ఎవరూ కల కూడా కనలేదు. పార్లమెంటులో అతి పెద్ద పార్టీగా గుర్తింపు పొందడమే కాదు - కమ్యూనిస్టులతో సహా బిజెపి యేతర పార్టీలన్నీ ఏక కంఠంతో ఆమెకు మద్దతు పలికాయి. ములాయం సింగ్ వంటి వారు ఆమె కోరకుండానే, నేరుగా రాష్ట్రపతి వద్దకు వెళ్లి మరీ తమ సమర్థన లేఖ సమర్పించారు. దానితో అవకాశానికి మించిన బలం చేకూరింది. వాజ్‌పాయి నేతృత్వంలోని సంకీర్ణంతో పోల్చి చూస్తే - ఈ సంఖ్యా బలం చాలా పెద్దది. దానితో రాష్ట్రపతి నుంచి సోనియా గాంధీకి ఆహ్వానం అందింది. ప్రమాణ స్వీకారం ఒక్కటే తరువాయి. దేశం యావత్తూ ఆమెను కొత్త ప్రధానమంత్రిగా చూడడానికి సిద్ధపడింది. ఆ దశలో ఉరుములేని పిడుగు వంటి వార్త - సోనియాగాంధీ ప్రధానమంత్రిత్వం వద్దు అన్నారని. ఎవరిలోనూ ఒక పట్టాన నమ్మకం కల్గ లేదు; దాదాపుగా అందరూ దీన్ని ఒక డ్రామాగా భావించారు; ఏదో ఒక దశలో ఎవరో ఒకరు వచ్చి బ్రతిమలాడితే సోనియాగాంధీ సరేనని రాష్ట్రపతి భవన్‌కు వెళ్తారనే భావించారు. అందువల్లనే కాంగ్రెస్ పార్లమెంటరీ సమావేశంలో ఎమ్పీలందరూ ఆమెపై విపరీతమైన ఒత్తిడి తెచ్చారు; కొందరు కళ్లనీళ్లు పెట్టు కున్నారు కూడా. కాని ఆమె వినిపించు కోలేదు. సున్నితంగానే చెప్పినప్పటికీ - స్థిరంగా నిల్చింది - తనకు పదవి వద్దు అని. ఆ సమావేశంలో ఆమె చేసిన ప్రసంగం అక్కడున్న ఎమ్పీలనే కాదు - టివిలలో ఆ దృశ్యం చూస్తున్న యావత్ ప్రజానీకపు హృదయాలను కదిలించి వేసింది. ఆమె ఇంటి ముందు జనం అయితే హిస్టీరియా రోగుల వలె వూగి పోయారు; ఆమె ప్రధాని కాకుంటే ప్రాణత్యాగం చేస్తామని శపథాలు చేశారు. సోనియాగాంధీ ప్రధానమంత్రిత్వాన్ని నిరాకరించడం ఇది మొదటిసారి కాదు; 1991లో రాజీవ్‌గాంధీ మరణానంతరం కాంగ్రెస్‌వాదులు తన ఇంటి ముందు నిలబడి దీనంగా ప్రాధేయపడినా వినిపించుకోకుండా, పదవిని నిరాకరించారామె. అయితే అప్పుడామెకు ఇంత గుర్తింపు రాలేదు. అది కేవలం రాజీవ్‌గాంధీ భార్యగా వచ్చిన అవకాశం. ఆమె ప్రయత్నం అంటూ ఏదీ లేదు. కాని ఇప్పుడట్లా కాదు. ఈ ఎన్నికలలో ఆమె టిక్కెట్ల పంపకం నుంచి అన్నీ తానే చూసింది; దేశమంతా తానే తిరిగి ప్రచారం చేసింది; కాంగ్రెస్ అంటే తాను అనే అభిప్రాయం ప్రజలలో కల్గించింది; పార్టీలో, ఆ తర్వాత ప్రభుత్వంలో ఆమె పాత్ర, ప్రమేయం పట్ల పూర్తి అవగాహన తోనే ప్రజలు కాంగ్రెస్‌కు ఓటు చేశారు; గెలిపించారు. ఈనాటి కాంగ్రెస్ విజయం ఆమె స్వంత కష్ట ఫలితం. అందువల్ల ఆమెకు ప్రధాన మంత్రిత్వం స్వీకరించే అర్హత కల్గింది. అందువల్లనే ఆమె దాన్ని వద్దు అన్నప్పుడు కాని; అంతకు ముందు సుష్మా స్వరాజ్ వంటి బిజెపి ధాందన వాదులు ఆమె పట్ల విమర్శలు చేసి నప్పుడు కాని ప్రజలలో అలజడి రేగింది. ఒకటికి రెండుసార్లు ప్రధాన మంత్రిత్వం వదులు



కున్న త్యాగమయిగా ఆమె పేరు చరిత్రలో నిల్చి పోతుంది. ఈసారి ఈ పదవి వదులుకోవడానికి బిజెపి చేసిన అల్లరి ఒక కారణం అని రాజకీయ పండితుల అభిప్రాయం. తన పదవి వల్ల దేశంలో అలజడి చెలరేగడం; ప్రజలు రెండు వర్గాలుగా చీలి పోయి ఉద్రిక్తతలు రేగడం ఇష్టం లేకనే ఆమె వెనక్కు తగ్గారని చెప్తున్నారు. ఆ కారణమే నిజమైనా ఆమె వ్యక్తిత్వం వున్న

తరువ 7వ పేజీలో




# సంస్మరణ

మాకు అత్యంత ప్రియతములు, మా అభ్యున్నతికి కారకులు

బంధు జనప్రియులు, సమతావాది

## పూండ్ల చెంచురెడ్డి గారు

పరమపదించి 27.5.2004తేదికి

పదహారు సంవత్సరాలు నిండుతాయి.

ఈ సందర్భంలో వారిని సంస్మరించుకుంటూ...

భార్య: పూండ్ల కామేశ్వరమ్మ

కుమారులు - కోడళ్లు

డా॥ పూండ్ల శ్రీనివాసులురెడ్డి - పూండ్ల దేవసేన

పూండ్ల వెంకురెడ్డి - పూండ్ల అరుణ

మనుమలు... మనుమరాండ్రు

సరిత, సతీష్, వినీల, షాలిని


Edited, Printed and Published by N. Dolendra Prasad